## చంచల్‌గూడలో 12 గంటలు గడిపిన అల్లు అర్జున్

సైదాబాద్, డిసెంబర్ 14 : సంధ్య థియేటర్ తొక్కిలాట ఘటనలో అరెస్టైన అల్లు అర్జున్‌కు శుక్రవారం సాయంత్రం న్యాయస్థానం రిమాండ్ విధించింది. ఐదున్నర గంటల ప్రాంతంలో చంచల్‌గూడ జైలుకు తరలించిన విషయం అందరికి తెలిసిందే. జైలుకు వచ్చిన కొద్ది వ్యవధిలోనే బెయిల్ ఇవ్వటంతో రాత్రి 11 గంటల వరకు అనేక ట్విస్ట్‌లొచ్చాయి. ఉదయమే విడుదల చేస్తామని జైళ్లశాఖ అధికారులు ప్రకటించటంతో అభిమానులు కొందరు వెళ్లిపోగా, మరి కొందరు జైలు పరిసర ప్రాంతాల్లో సంచరించటం కన్పించింది. శనివారం ఉదయం 6:39 గంటలకు అధికారులు రహస్యంగా జైలు వెనుక గేట్ ద్వారా అల్లు అర్జున్‌ను విడుదల చేశారు.

### మంజీరా బ్యారక్ - 1లో..

అల్లు అర్జున్‌కు విడుదల బెయిల్ ఆర్డర్ సకాలంలో అందకపోవటంతో జైలు అధికారులు శనివారం ఉదయం విడుదల చేశారు. శుక్రవారం సాయంత్రం ఐదున్నర గంటలకు చంచల్‌గూడ జైలుకు వచ్చిన అర్జున్ శనివారం ఉదయం 6 గంటల వరకు ఉండి 12 గంటలపాటు జైలు జీవితం గడిపారు ఆయనకు అండర్ ట్రయల్ ప్రిజన్ నం. 7697, మంజీరా బ్యారక్–1 కేటాయించారు. అప్పటికే ఇద్దరు రిమాండ్ సాధారణ ఖైదీలుండగా.. భోజనం చేయకుండానే సాధారణ ఖైదీ మాదిరిగా నేలపై పడుకుని ఉన్నారని తెలుస్తోంది. రెండు గంటల పాటు నిద్రించారని.. శనివారం తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో బెయిల్ ఆర్డర్ పత్రాలు ఆలస్యం కావడానికి కారణాలు అడిగారని తెలిసింది. ఐదు గంటల నుంచే అధికారులు విడుదలకు సంబంధించిన కసరత్తు ప్రారంభించి ఆరున్నర గంటలకు విడుదల చేశారు. జైలు సూరింటెండెంట్‌కు రూ.50 వేల వ్యక్తిగత పూచికత్తుకు సంబంధించిన పత్రాలు సమర్పించి విడుదలయ్యారు. అభిమానుల రాకను గమనించిన సైదాబాద్ డివిజన్ ఏసీపీ వెంకన్న నాయక్ ఆధ్వర్యంలో డబీర్‌పుర, మాదన్నపేట పీఎస్ పోలీసులు, ప్రత్యేక బలగాలతో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

## గ్రూప్ - 2 పరీక్షలకు ప్రత్యేక బస్సులు

హయత్‌నగర్ : ఈ నెల 15, 16 తేదీల్లో జరిగే టీజీపీఎస్సీ గ్రూప్–2 పరీక్ష కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నామని ఆర్టీసీ హయత్‌నగర్ డిపో–1 మేనేజర్ విజయ్ తెలిపారు. అభ్యర్థుల కోసం ఎల్బీనగర్, హయత్‌నగర్ బస్‌స్టాండ్‌ల్లో ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామని, మజీద్‌పూర్ అవంతి కళాశాల, కేవీకే కళాశాలకు ఎల్బీనగర్ నుంచి ఉదయం ప్రతి 15 నిమిషాలకు ఒక బస్సు, కుంట్లూరు పల్లవి కళాశాల వెళ్లడానికి హయత్‌నగర్ నుంచి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని వివరించారు.

# పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



ఎల్వోసీని బాధిత కుటుంబసభ్యులకు అందజేస్తున్న ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి




సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, డిసెంబర్ 14 : సీఎంఆర్‌ఎఫ్‌ను సద్వినియోగం చేసుకోవాలని, పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం సహాయనిధి తోడ్పాటునందిస్తుందని ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి త్యాగరాయ నగర్ కాలనీకి చెందిన అలివేలమ్మ మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్నది. ఆమెకు శస్త్ర చికిత్స అవసరమైన నేపథ్యంలో ఆర్థికఇబ్బందుల్లో ఉన్న కుటుంబసభ్యులు విషయాన్ని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన సీఎం సహాయనిధి ద్వారా రూ. లక్ష ఎల్వోసీ మంజూరు చేయించారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే అలివేలమ్మ కుటుంబసభ్యులకు ఎల్వోసీ అందజేశారు. కార్యక్రమంలో నాయకులు తిలక్ రావు, కృష్ణ పాల్గొన్నారు.

### సీనియర్ సిటిజన్స్‌ను గౌరవించాలి

సీనియర్ సిటిజన్స్‌ను గౌరవించుకోవడం మన ధర్మమని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తెలిపారు. నాగోల్ డివిజన్ పరిధి మధురానగర్ కాలనీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 5వ వార్షికోత్సవాన్ని శనివారం కాలనీలో నిర్వహించారు. ఎమ్మెల్యే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పోషణ సంక్షేమ చట్టం 2007, హిందూ దత్తత పోషణ చట్టం 1956 ప్రకారం వృద్ధులైన తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలదన్నారు. కార్యక్రమంలో రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, హయత్‌నగర్ డీసీ యాదయ్య, కార్పొరేటర్లు చింతల అరుణ, కొప్పుల నర్సింహారెడ్డి, హయత్‌నగర్ సర్కిల్ ఆసరా సంఘాల అధ్యక్షుడు పార్టీ యాదిరెడ్డి, కార్యదర్శి హరినాథ్ బాబు, డాక్టర్ నాగేశ్వర్‌రావు, కాలనీ అధ్యక్షుడు మోహనాచారి, కార్యదర్శి నరసింహారెడ్డి, బి. మల్లేశ్, ఉజ్జిని రత్నాకర్‌రావు, అయ్యవారి జానకి, చక్రధర్, ప్రశాంత్‌రెడ్డి, జగదీశ్వర్ పాల్గొన్నారు.

## పౌష్టికాహారం అందిస్తున్నాం



చిన్నారులతో మాట్లాడుతున్న మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనితా రామచంద్రన్

ఆర్కేపురం, డిసెంబర్ 14 : అంగన్‌వాడీ సెంటర్లో చిన్నారులకు పౌష్టికారాన్ని అందిస్తున్నామని మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనితా రామచంద్రన్ పేర్కొన్నారు. మన్సూరాబాద్ బీసీ బాలికల హాస్టల్‌లో మెనూ చార్జ్‌స పెరిగిన సందర్భంగా శనివారం అనితా రామచంద్రన్ ఎన్టీఆర్ నగర్ అంగన్‌వాడీ సెంటర్‌ను–5 సందర్శించారు. యాప్‌లో పిల్లల అటెండెన్స్‌ను చెక్ చేశారు. గర్భిణులు ఆరోగ్యలక్ష్మి కార్యక్రమానికి హాజరవుతున్నారా.. అని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అందుతున్న సదుపాలయాలు, ఫుడ్ స్టోర్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో కవిత, హర్షిత, గీత, గంగా పాల్గొన్నారు.

## రహదారుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

- అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



తులసీరాంనగర్ లంకలో సీసీరోడ్డు మరమ్మతుల పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక, డిసెంబర్ 14 : నియోజవకర్గ వ్యాప్తంగా ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులపై ప్రత్యేక దృష్టి సారించామని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శనివారం గోల్నాక డివిజన్ తులసీరాంనగర్ లంకలో రూ. 29 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు మరమ్మతు పనులను స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. దీంతో పాటు మంచి నీటి, డ్రైనేజీ, పార్కుల సుందరీకరణ, కమ్యూనిటీ హాళ్ల ఏర్పాటు వంటి పనులు విస్తృతంగా చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## డిఫెన్స్‌ల్యాబ్ క్వార్టర్స్‌లో క్రిస్మస్ వేడుకలు



కంచన్‌బాగ్‌లోని డీఆర్డీవోలోని నూతన ఆడిటోరియంలో శనివారం క్రిస్మస్ వేడుకలను డీఆర్డీవో ల్యాబ్స్ క్రిస్టియన్ ఫెలోషిప్ ఆధ్వర్యం లో జరుపుకున్నారు. వేడుకలకు డీఆర్‌డీఎల్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ డి.రాజాసింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కేక్ కట్ చేసి, 2025 క్యాలెండర్ ఆవిష్కరించారు. వేడుకల్లో ప్రొ. ప్రకాశ్ గంటెల క్రిస్మస్ సందేశం అందించారు. కార్యక్రమంలో డీఆర్డీవో ల్యాబ్స్ క్రిస్టియన్ ఫెలోషిప్ ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ టి.వి. భాస్కర్, వైస్ చైర్మన్ సీహెచ్.అనిల్, కార్యదర్శి టి. శివ, కమిటీ సభ్యులు, డీఆర్డీవో ఉద్యోగులు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు. - సైదాబాద్

## చైతన్యకు విశ్వేశ్వరయ్య బెస్ట్ ఇంజినీర్ జాతీయ అవార్డు



మన్సూరాబాద్, డిసెంబర్ 14: విశ్వేశ్వరయ్య బెస్ట్ ఇంజినీర్ జాతీయ అవార్డుకు మన్సూరాబాద్‌కు చెందిన తోడేటి చైతన్య ఎంపికయ్యారు. కొన్నేండ్లుగా స్పా నెక్స్ ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో రూరల్ వాటర్ సప్లై, ఇరిగేషన్ ప్రాజెక్టులను సమర్థవంతంగా నిర్వహిస్తున్నందుకు గాను బహుజన సాహిత్య అకాడమీ (బీఎస్‌ఏ) జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ ఆధ్వర్యంలోని కమిటీ తోడేటి చైతన్యను విశ్వేశ్వరయ్య బెస్ట్ ఇంజినీర్ అవార్డుకు ఎంపిక చేశారు. న్యూఢిల్లీలో ఆదివారం జరిగే బహుజన సాహిత్య అకాడమీ 5వ నేషనల్ కాన్ఫరెన్స్ సందర్భంగా అవార్డును చైతన్య అందుకోనున్నారు. అవార్డుకు తనను ఎంపిక చేసిన బీఎస్‌ఏ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ, ప్రధానకార్యదర్శి సుబ్రహ్మణ్యంకు కృతజ్ఞతలు తెలిపారు.




## వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి




ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రాచులూరు ఎంపీటీసీ బాల్‌రాజ్ కోరారు. గ్రామ పంచాయతీ ఆవరణలో శనివారం అవేర్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరాన్ని ఎంపీటీసీ ప్రారంభించారు. పేదలకు వైద్యం అందించడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని, కామినేని దవాఖాన డాక్టర్లు 105 మందికి పరీక్షలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో అవేర్ కార్యనిర్వాహక అధికారి వెంకన్న, తరుణ్, మాజీ సర్పంచ్ శ్రీనివాసచారి, మాజీ ఉప సర్పంచ్ శివశంకర్, డాక్టర్లు రమ్య, దేవేంద్ర, దృతి పాల్గొన్నారు. - కందుకూరు



దిల్‌సుఖ్‌నగర్ స్వర్ణకార మార్కెట్ ఆవరణలో అపోలో వారి సౌజన్యంతో విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం, మలక్‌పేట, ఎల్బీనగర్ నియోజకవర్గం వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. 300 మందికి ఉచితంగా షుగర్, థైరాయిడ్ పరీక్షలు, దంత, కంటి వైద్య, చర్మ వైద్య సేవలు అందించారు. - హయత్‌నగర్

## నేడు త్రిశూల్ ప్రతిజ్ఞ దీక్ష

ఆర్కేపురం, డిసెంబర్ 14 : విశ్వహిందూ పరిషత్ వివేకానంద జిల్లా బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నేడు మధ్యాహ్నం 3:30 గంటల నుంచి రాత్రి 7:30 వరకు సరూర్‌నగర్ మండల కార్యాలయం వెనుక వైపునున్న సరూర్‌నగర్ మండల గ్రౌండ్‌లో వివేకానంద జిల్లాలోని 13 ప్రఖండలల్లోని బజరంగ్ దళ్ కార్యకర్తలతో త్రిశూల్ ప్రతిజ్ఞ దీక్ష జరుగుతుందని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలతో రెండు కిలోమీటర్లు పద సంచాలన్ ఉంటుందన్నారు. మండల గ్రౌండ్ నుంచి మహాలక్ష్మి టెంపుల్ ఎక్స్ రోడ్డు వరకు అక్కడ నుంచి సరూర్‌నగర్ చౌడి అక్కడ నుంచి తిరిగి గ్రౌండ్ రానున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి అతిథులు, విశిష్ఠ అతిథులు హాజరవుతున్నట్లు తెలిపారు.



ఆర్కేపురం, డిసెంబర్ 14 : కొత్తపేటలోని పీవీటీ మార్కెట్‌లో శనివారం 21వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. పీవీటీ మర్చంట్ కమిటీ అధ్యక్షుడు కైరెంకొండ ధనుంజయ మాట్లాడుతూ.. 20 ఏండ్లుగా కస్టమర్స్, హోల్ సెల్ వ్యాపారస్తులు అభిమానం చూపిస్తూ వస్త్రాలను కొనుగోలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో బొడ్డు శ్రీధర్, భువనగిరి శ్రీనివాసులు, తడక కృష్ణ, చెరుకు భిక్షపతి, ప్రసాద్ కుమార్, సురేశ్, రెడ్డయ్య, పోచయ్య, రాజేంద్రప్రసాద్, రచ్చ రాజు, చిలువేరు చంద్రయ్య, భారతపురుషోత్తం, బడుగు దానయ్య, మిర్యాల సోమయ్య, రచ్చ కృష్ణమూర్తి, సత్యనారాయణ, జెల్లలక్ష్మి, పెంటయ్య, నారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### వీధి వ్యాపారులు ఆర్థికంగా ఎదగాలి



జనహిత సేవా సమితి, విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిరుపేద హిందూ కుటుంబాలకు సరూర్‌నగర్ హుడా కాంప్లెక్స్‌లో తోపుడు బండ్లు, వేయింగ్ మిషన్లను ఉచితంగా అందజేశారు. విశ్వహిందూ పరిషత్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్యం, ఎక్కా చంద్రశేఖర్జీ, రావినూతన శశిధర్, ఉదయ్ కర్కరే పాల్గొన్నారు. - ఆర్కేపురం

### పారిశుధ్య పనులు పరిశీలన



పారిశుధ్య నిర్వహణ పనులను సక్రమంగా నిర్వర్తించాలని మూసారాంబాగ్ కార్పొరేటర్ బి.భాగ్యలక్ష్మీమధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారం శ్రీపురం కాలనీలో దేవి రెసిడెన్సీ అపార్ట్‌మెంట్ వద్ద పారిశుధ్య పనులను పరిశీలించారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. వీధిదీపాల సమస్యలున్నాయని, జీహెచ్‌ఎంసీలో నిధుల కొరత ఉండడంతో జాప్యం నెలకొందని జడ్సీ దృష్టికి తెసుకెళ్లిన పరిష్కారం కాలేదన్నారు. కార్యక్రమంలో శానిటేషన్ జవాన్ రమేశ్, సూపర్‌వైజర్ నర్సింగ్, కాలనీవాసులు పాల్గొన్నారు. - మలక్‌పేట

### 22 నుంచి బ్యాడ్మింటన్ టోర్నమెంట్

నేరేడ్‌మెట్ : బ్యాడ్మింటన్‌పై ఆసక్తి ఉన్న క్రీడాకారులందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని టోర్నమెంట్ ఆర్గనైజేషన్ సెక్రటరి రమేశ్ పిల్లలమర్రి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ఈనెల 22 నుంచి 24 వరకు బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆదేశాల మేరకు 'శ్రీ పానిరావుకుంట మెమోరియల్' తెలంగాణ ఓపెన్ సబ్ జూనియర్ అండర్ 15,17 టోర్నమెంట్ .. భాస్కర్‌బాబు ఎంఎల్‌ఆర్‌ఐటీ బ్యాడ్మింటన్ అకాడమీలో జరగనున్నట్లు చెప్పారు. ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్‌ఆర్‌టీ చైర్మన్ మర్రి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. డిసెంబర్ 19 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, వివరాలకు 9849909992ను సంప్రదించాలని తెలిపారు.

# నాణ్యమైన విద్య అందించడానికి కృషి



గురుకుల పాఠశాలలో న్యూ కామన్ డైట్ మెనూను ప్రారంభిస్తున్న రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ దానకిశోర్, అధికారులు



గుర్రం గూడ మైనార్టీ గురుకుల పాఠశాలలో కామన్ డైట్‌ను ప్రారంభిస్తున్న డిప్యూటీ కలెక్టర్ రాజు



గుర్రంగూడ గురుకులంలో కిటికీలకు పరదలు కట్టిన దృశ్యం

కందుకూరు, డిసెంబర్ 14: గురుకుల పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ దానకిశోర్ తెలిపారు. ఎన్‌ఆర్‌ఐ ఇంజినీరింగ్ కళాశాలలోని గురుకుల బాలికల పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. న్యూ కామన్ డైట్ మెనూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు దేశం, రాష్ట్రం గర్వపడేవిధంగా మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు . ఉపాధ్యాయుల కృషి వల్లే తనలాంటి వారు ఉన్నత స్థాయికి ఎదిగినట్లు తెలిపారు. శనివారం రోజు పుట్టిన రోజు గల విద్యార్థులతో కేక్ కట్‌చేయించి ఆనందం నింపారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, సీడీపీఓ శాంతిశ్రీ, తహసీల్దార్ గోపాల్, నాయబ్ తహసీల్దార్ తాజుద్దిన్, ఎండీఓ గీత, ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, ఎంఈఓ నరసింహ, వెంకట్ శేఖర్, అంగన్‌వాడీ సూపర్ వేజర్లు సబిత, శ్రీలత, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### గుర్రం గూడ గురుకులంలో.. డిప్యూటీ కలెక్టర్ రాజు

బడంగ్‌పేట, డిసెంబర్14 : బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడలోని మైనార్టీ గురుకుల పాఠశాలను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహరెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కమిషనర్ సరస్వతి, కార్పొరేటర్లు దడిగ శంకర్, గడ్డం లక్ష్మారెడ్డితో కలిసి డిప్యూటీ కలెక్టర్ రాజు సందర్శించారు. కామన్ డైట్ ప్రోగ్రాంను ప్రారంభించారు. అధికారిక కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు వేదిక పైకి పిలువడంతో స్థానిక కార్పొరేటర్లు పెదవి విరిచారు. హాస్టల్‌లో కిటికీలు లేక.. పరదాలు మాత్రమే కట్టారు. అవి కూడా అధికారులు వస్తున్నారని అమర్చారని స్థానికులు పేర్కొంటున్నారు. విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచడం జరిగింది కనుక పౌష్టికాహారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

### యూనిఫామ్ డైట్ ప్రోగ్రాంను ప్రారంభించిన ఎమ్మెల్సీ

సైదాబాద్, డిసెంబర్ 14 : ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని యాకుత్‌పుర మైనార్టీ గురుకుల పాఠశాల బాయ్స్ – 2లో శనివారం ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. హాస్టల్‌లోని వంట గది, తరగతి గదులను పరిశీలించి, విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రమేశ్, పాఠశాల ప్రిన్సిపాల్ జె. వెంకటేశ్వర్లు, పాఠశాల కో– ఆర్డినేటర్ రవికుమార్, ఉపాధ్యాయులు బాల్‌రాజ్, లక్ష్మారెడ్డి, చారి, వెంకటేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### పౌష్టికాహారం తీసుకోవాలి

హయత్‌నగర్ : పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యంతో ఉండాలని తహసీల్దార్ కె.జానకి, కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. శనివారం 'కామన్ డైట్ మెను'ను వసంతనగర్ కాలనీలో మైనార్టీ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్‌లో ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ పి.సౌమ్య, డిపార్ట్‌మెంట్ ఆఫ్ అడల్ట్ ఎడ్యుకేషన్ స్పెషల్ ఆఫీసర్ జె.నాగలక్ష్మి, హయత్‌నగర్ తహసీల్దార్ కె.జానకి హాజరయ్యారు. 'కామన్ డైట్ మెను' పుస్తకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.




యాకుత్‌పుర మైనార్టీ గురుకుల పాఠశాలలో యూనిఫామ్ డైట్ ప్రోగ్రాంను ప్రారంభింస్తున్న ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్



హయత్‌నగర్ : విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన



ఘట్‌కేసర్‌లో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలని దీక్ష చేస్తున్న మహిళా కౌన్సిలర్లు, కో – ఆప్షన్ సభ్యులు, నాయకురాళ్లకు సంఘీభావం తెలుపుతున్న నాయకులు

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT : L.B.NAGAR**
**E.P.NO. 97 OF 2024**
**IN**
**O.S.NO. 289 OF 2022**

Between:
Amireddy Jhansi … Decree Holder/Plaintiff
And
M/s.Sree Constructions & another
...Judgement Debtors/Defendants

TO,
1. M/s.Sree Constructions, Rep by its Managing Partner, Sri P.Satyam Reddy, S/o. Shankar Reddy, Aged 53 years, Occ; Business, R/o. Plot No.39, Adithya Nagar, Mansoorabad, L.B.Nagar, R.R.Dist-68.
2. Sri Chippa Venkatesham, Rep by his Devlopment - Cum-GPA-Holder, M/s. Sree Constructions, Rep by its Managing Partner, Sri P. Satyam Reddy, S/o. Shankar Reddy, Aged 53 years, Occ: Business, R/o. Plot No. 39, Adithya Nagar, Mansoorabad, L.B. Nagar, R.R.Dist-68.
….Judgement Debtors/Defendants

Whereas the above named Decree Holder/ Plaintiff have filed the above Execution Petition against you to execute the regular sale deed in favour of Decree Holder/Plaintiff, in respect of schedule property. The Hon'ble court posted the matter on 30-12-2024. Therefore you are hereby requested to appear before the Hon'ble Principal Senior civil Judge, Ranga Reddy District, at: L.B.Nagar, on 30-12-2024 at 10-30 A.M., either in person or through counsel duly instructed. Otherwise, the matter will be heard and decided exparte in your absence.

**Schedule Property**

All that premises bearing Shop Nos.10 & 11, in Fifth floor at "Sree Homes" with super built up area of 1290 Sft, (including common area with 2 car parking) along with undivided share of land admeasuring 33 Sq Yards out of 2400 Sq yards, situated at House No.8-7-91/17/1 (PTI No.1030808329) in Sy no.59, Ward No.8, Block-7, situated at Hastinapuram south, Sagar Road, Karmanghat village, Saroor Nagar Revenue Mandal, Ranga Reddy District, GHMC under L.B. Nagar Circle., and bounded by:Boundaries for the Entire land **East:** Land belongs to Kottam Mallaiah, **West:** Land belongs to Vendor C.R.Mohan Rao **North:** Highway Hyd to Nagarguna Sagar, **South:** Land belongs to Vendor C.R.Mohan Rao, Boundaries for the Shop No.10 & 11 **East:** Open to Sky, **West:** Corridor, **North:** Open to Sky, **South:** Shop No.9.
(By order of the court)
**Sd/- Krishna Gulagari,** Advocate
H.No. 2-3-457/1, Sai Nagar Colony, Nagole, Hyderabad. (Counsel for the Decree Holder)